పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# నగరాల్లో , పట్టణాల్లో అక్రమ కట్టడాలను కూల్చి వేస్తాం

**ఎల్ఆర్ఎస్ , బీఆర్ఎస్ లను సద్వినియోగం చేసుకోవాలి**

**రాబోయే మూడేళ్ల లో రూ .5000 కోట్లతో కచ్చా డ్రైన్స్ నిర్మాణం**


**ప్రజా ప్రతినిధులు, అధికారుల సమీక్ష సమావేశంలో మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ,నవంబర్ 19:**ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరగాలని రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ , బీఆర్ఎస్ తీసుకొచ్చామని ఈ పథకాలను ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి .నారాయణ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్పొరేషన్, అర్బన్ అథారిటీ పైన, రోడ్లు, డ్రైనేజ్, టీడీఆర్ఎస్, ఎల్ఆర్ఎస్ బి ఆర్ఎస్ అంశాలపై బుధవారం మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, కార్పొరేషన్ కమిషనర్ రాహుల్ కుమార్ మీనా, జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్, అధికారులు హాజరైయారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధూలు పలు అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు చేసారు. బొమ్మూరు నుంచి సరస్వతి ఘాట్ వరకు రూ .100 కోట్లు వ్యయంతో 80 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదన వచ్చింది. నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు ప్రతిపాదనలు ఇచ్చారు. మధురపూడి నుంచి కడియం వరకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలని సూచించారు. వీటిపై స్పందించిన మంత్రి మాట్లాడుతూ, కన్సల్టెంట్ చేత పూర్తి అధ్యయనం చేయాలన్సీ ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీలో 4 నుంచి 8 అంతస్తులు మేర నిర్మాణాల పక్కనే కచ్చా డ్రైన్స్ ఉన్నాయని, ఈ డ్రైన్స్ పూర్తి చేయాలంటే రూ. 29 వేల కోట్లు కావాలన్నారు. ఎక్కువ నిర్మాణా లు, ప్రజలు ఉన్న ప్రాంతలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని రాబోయే మూడు సంవత్సరాల్లో రూ .5000 కోట్లు

కచ్చా డ్రైన్స్ ను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నగర పరిధిలో 862 కిలోమీటర్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందని, అందులో 180 కిలోమీటర్లు పూర్తి చేయడానికి రూ .65 నుంచి 75 కోట్లు వ్యయం అవుతుం దన్నారు. అంచనా వేస్తే నిధులు విడుదల చేసి ప్రారంభించాలని ఆదేశించారు. నగరంలో టిడిఆర్ బాండ్స్ 40 పెండింగ్లో ఉన్నాయని, నెల రోజుల్లో క్లియర్ చేస్తామన్నారు. భూ సేకరణ లో భూమి తీసుకుంటే 21 రోజుల్లో టిడిఆర్ బాండ్స్ ఇస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లోఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకొని రెగ్యులర్ చేసుకోవాలన్నారు. అక్రమ కట్టడాలను అధికారులు గుర్తించి కూల్చడం జరుగుతుందన్నారు.ఇప్పటికే మున్సిపల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నగరాల్లోనూ, పట్టణాల్లోనూ అక్రమ నిర్మాణాలను కుల్చటం మొదలు పెట్టారన్నారు.

# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది-మంత్రి రామానాయుడు








**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 19**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం గౌరీపట్నంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అతిధులుగా మంత్రి రామానాయుడు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందని రైతులు సద్విని చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ రైతు బాగుంటే రాష్ట్రం అభివృద్ధి చెందన్నారు. తమ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా వారి ముఖంలో చిరునవ్వు చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అందులో భాగంగా మాట ప్రకారం రైతులు ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. గోపాలపురం నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన 33వేల 133 మంది రైతులకు 22 కోట్ల రూపాయలు ఖాతాల్లో జామ చేయడం జరిగిందన్నారు. ప్రతి రైతు కుటుంబంను ఊరట కలిగించే విధంగా విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర ఉప ప్రభుత్వం తరపున 5000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం తరపున 2000 రూపాయలు మొత్తంగా 7000 రూపాయలు రైతులు ఖాతాలో జమ అయ్యే అన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రైతులు సంక్షేమం దృష్టిలో ఉంచుకుని త్వరలోనే సమావేశం నిర్వహిస్తున్నామని దానికి రైతులను ఆహ్వానించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు నియోజకవర్గంలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాలకు చెందిన సొసైటీ అధ్యక్షులు , ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం రోడ్డు పాలు..

## రోడ్డు వెంబడి పోతున్న పట్టించుకోని వైనం



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 19:**రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం రైస్ మిల్లులకు చేరే క్రమంలో రోడ్డుపై పడిపోతుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించే క్రమంలో నిర్లక్ష్యం కారణంగా రోడ్డుపై బస్తాలు పడిపోతున్నాయి. సీతానగరం మండలంలోని సీతానగరం రహదారి గుండా వెళ్లే లారీల్లో నుంచి ధాన్యం బస్తాలు కింద పడిపోయిన వాహనదారులు డ్రైవర్లకు సమాచారం ఇస్తే కూడా అప్రమత్తం గాని పరిస్థితి ఉంది. మండలంలోని పలు గ్రామాల పరిధిలోని సహకార పరపతి సంఘాల్లో కొనుగోలు ప్రారంభమైంది. ధాన్యం రైస్ మిల్లులకు తరలించడంలో లారీ డ్రైవర్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తాము నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైస్ మిల్లకు వెళ్తున్న ఓ లారీ నుంచి ధాన్యం బస్తాలు కింద పడ్డాయి. ఆ రోడ్డు గుండా లారీ పక్కన ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేకుంటే ప్రాణ నష్టం సంభవించేది. ఎన్నోసార్లు ధాన్యం బస్తాలు కింద పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. సహకార అధికారుల నిర్లక్ష్య వైఖరితో పాటు ట్రాన్స్పోర్ట్ అధికారులు కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసి లారీలు పాతవి కావడంతో రైతులు పండించిన ధాన్యం రోడ్డుపె పడిపోతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధాన్యం తూకం వేసిన అనంతరం తాళ్లతో వడ్లలోడును హమాలీలు కడతారు. అయితే డ్రైవర్లు లారీను ఇష్టారీతిన నడపడంతో బస్తాలు రోడ్లపై పడిపోతున్నాయి. అధికారుల నిర్లక్ష్య ధోరణిధాన్యం కొనుగోలు కేంద్రాలకు వాహనాలు కేటాయించే ముందు ట్రాన్స్పోర్ట్ అధికారులు లారీ కండిషన్లను పట్టించుకోకపోవడం లేదు. లారీ డ్రైవర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో పాటు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ధాన్యం బస్తాలు రోడ్డు పాలువుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. లారీలో పట్టే ధాన్యం ఎంత అసలు తీసుకెళుతున్న ధాన్యం ఎంత అనే విషయాన్ని నిషింతంగా పరిశీలించాలని రైతులు అంటున్నారు. సహకార సంఘాల అధికారులు సైతం లారీల కండిషన్ పరిశీలించాక పోవడంతో పాటు ధాన్యం తరలింపునకు పర్యవేక్షించాలని రైతుల కోరుతున్నారు. ఓవర్ లోడ్ తో వెళ్తున్నా వాహనాలపై రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



# నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్**

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 19:**పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల నిర్వాసితులైన వారి సమస్యలు పరిష్కారానికిచర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజు అన్నారు. బుధవారం మండలంలోని నేలదోనెలపాడు లో గల కొత్త కొండ మొదలు పునరావస కాలనీ లో నిర్వాసితులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పునరావాస కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్కు నివేదించిన 13 ప్రధాన సమస్యలను నిర్వాసితులు ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ, దేవీపట్నం ,గంగవరం మండలాలకు చెందిన అధికారులు తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో లక్ష్మణరావు ,మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్ తదితర మండల స్థాయి అధికారులు ఉన్నారు.

# ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి




**అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్**

**అల్లూరి జిల్లా ప్రతినిధి, పెన్ పవర్ ,నవంబర్ 19:**బుధవారం ఉదయం అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. బుధవారం రంపచోడవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా జరుగుతున్న ఆపరేషన్ సంభవ్ లో భాగంగా 13 మంది మావోయిస్టులు మృత్యువాత పడ్డారని ఆయన తెలిపారు. బుధవారం జరిగిన కాల్పుల్లో మావోయిస్టు కీలక నేత జోగారావు అలియాస్ శంకర్ తదితర ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఎదురు కాల్పుల్లో ఏపీ పోలీస్ తో పాటు సిఆర్పిఎఫ్ దళాలు ఆపరేషన్ లో పాల్గొన్నాయన్నారు. ఒరిస్సా చతిస్గఢ్ లో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో షెల్టర్ జోన్గా మారేడుమిల్లి మండలాన్ని చేసుకునేందుకుగాను మావోయిస్టు తరలివచ్చినట్లు ఆయన వెల్లడించారు. అల్లూరి జిల్లా పరిధిలో కేవలం ఒకరిద్దరు మినహా మావోయిస్టు మను కూడా పెద్దగా లేదని అన్నారు. మంగళవారం జరిగిన ఎన్కౌంటర్ లో మృతిచెందిన మృతదేహాలకు బంధువుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను అప్పగించడం జరుగుతుందన్నారు. మావోయిస్టుల ఎరివేతకు ఇంకా కూంబింగ్ జరుగుతుందని ఆయన వెల్లడించారు. అల్లూరి జిల్లా ని షెల్టర్ జోనుగా చేసుకునేందుకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వానపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ-రచ్చబండ నిర్వహణ






**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు19:**కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేషంగా స్పందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, ఎంపీపీ మార్గాన గంగాధర్ రావు, రాష్ట్ర ప్రచార విభాగం సెక్రటరీ ముసునూరి వెంకటేశ్వరరావు, నాయకులు బండారు రాజా, కామిశెట్టి అమ్మన్న తదితరులు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటు చేతుల్లోకి పంపే నిర్ణయం సాధారణ ప్రజలపై భారీ ఆర్థికభారం మోపుతుందని, మెడికల్ విద్య అందరికీ అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజల నిజమైన అభిప్రాయాన్ని కోటి సంతకాల రూపంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.

రచ్చబండలో గ్రామస్తులు తమ ఆవేదనను వెల్లగక్కుతూ, మెడికల్ కాలేజీ ప్రజా సొమ్ముతో నిర్మించబడినదని, దాన్ని ప్రైవేటు స్వాధీనం చేయడం అన్యాయం అని అభిప్రాయపడ్డారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సంతకాలు చేసి ఉద్యమానికి మద్దతు తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, అవసరమైతే ఉద్యమాన్ని మరింత బలపరుస్తామని స్పష్టం చేశారు.

# విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు



**అంబాజీపేట: పెన్ పవర్, నవంబర్ 19:** ప్రభుత్వం విద్యార్థులకు భవిష్యత్తులో విద్యాపరమైన ఇబ్బం దులు ఎదురవకుండా ఇటీవల ఆధార్ సంఖ్యను కేటాయిస్తున్నారు. ప్రస్తుతం ఆధార్ నంబర్ దేశవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా అందరికీ ఉపయోగపడుతున్నట్లే విద్యార్థులకు దేశవ్యాప్తంగా భావి విద్యా భ్యాసంలో ఎలాంటి సమస్యలు ఎదురవ్వకుండా ఆధార్ సంఖ్య ఉపయోగపడుతుంది. దీని కోసం విద్యార్థి ఆధార్ స్థానిక జెడ్పీ హైస్కూలులో వివరాలు ర్డులో వివరాలు ఎలా ఉన్నాయో అలాగే పేరు, పుట్టినతేదీ, తండ్రి, తల్లి వివరాలు నమోదు చేస్తేనే అధార్ సంఖ్య వస్తుంది. ఎక్కడ తేడా వచ్చినా అక్కడితో ఆగిపోయినట్లే. ఈ కారణంగా విద్యార్థులకు ఆధార్ సంఖ్య కేటా యించేందుకు విద్యాలయాల్లో ప్రత్యేకంగా ఆధార్ నమోదు శిబిరాలు ఏర్పాటుచేశారు.

## నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం..

**మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గిడ్డి.. రూ.20 వేలు ఆర్థిక సాయం..**



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 19,**ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు.మండలంలోని చిరతపూడి గ్రామపంచాయతీ పరిధిలోని కొంబత్తులవారి పేటకు చెందిన సత్యాల నాగేశ్వరరావు (45) అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. ఆయనకు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కొంబత్తులవారిపేటకు చేరుకుని నాగేశ్వరావు మృతదేహానికి నివాళులర్పించి,రూ.20 వేలు నగదును వ్యక్తిగతంగా సాయం చేశారు. నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, మాజీ సర్పంచి సరెళ్ళ వెంకటేశ్వర్లు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి






- ప్రభుత్వ శాఖల అధికారులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 19:**వచ్చే నెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా నుండి అత్యధిక కేసులు పరిష్కరించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి ఎస్.ఆర్.కె.ఆర్ స్పిన్నింగ్ మిల్స్‌లో అసంఘటిత రంగ కార్మికుల కోసం బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నల్సా వారి “అసంఘటిత రంగ కార్మికులకు న్యాయ సేవల పథకం %-% 2015” ద్వారా అందుతున్న సేవలు, కార్మికుల హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.కార్మికులందరూ తప్పనిసరిగా ఈ%-%శ్రమ్ పోర్టల్‌లో తమ వ్యక్తిగత , ఉద్యోగ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. న్యాయప రమైన సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిం చవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బి.ఎస్.ఎమ్. వల్లి, డీఎంహెచ్ఓ డా. భావన, ఎస్.సి., బి.సి., ఎస్.టి. వెల్ఫేర్ డిపార్ట్మెంట్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో బాధితులకు తక్షణ పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, రాజీకి వీలైన ఇతర కేసులను గుర్తించి వాటి జాబితాను వెంటనే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పంపాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో తూర్పు గోదావరి అదనపు ఎస్పీ ఎ.వి. సుబ్బరాజు, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, రాజమహేంద్రవరం ట్రాఫిక్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అడ్డుకొండ భూమిలో ఇండస్ట్రియల్ పార్క్ ఆలోచన విరమించుకోవాలి




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 19:** జగ్గంపేట మండలం మల్లిసాల, కే.గోపాలపురం మధ్యలో ఉన్న 583 ఎకరాల అడ్డుకొండ భూమిని రెండు గ్రామాల నిరుపేద ప్రజలకే పంచి పెట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం మల్లిశాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా భూమిలేని ఈ రెండు గ్రామాల నిరుపేదలు ఎన్నో కేసులు అనుభవిస్తూ, తిరుగుతూ, ఎన్నో దాడులను ఖండిస్తూ, తుప్పలు ,డొంకలు, రాళ్లు ,రప్పలు కొట్టుకుంటూ, ఆ భూమి వస్తే మా కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ఆశపడుతూ పోరాటం సాగిస్తూనే ఉన్నారు. ఈ రెండు గ్రామాల ప్రజలు ప్రతి సంవత్సరం మామిడికాయలు కాపలా కాస్తున్నారు, కోస్తున్నారు కూడా. గతంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి ప్రభుత్వ అధికారుల చుట్టూ, రాజకీయ నాయకులు చుట్టూ తిరుగుతూనే ఉన్నాము. అయినాగాని ఫలితం శూన్యం. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆ భూములను ఇండస్ట్రియల్ పార్క్ కి అప్ప చెప్పడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది సరైన ఆలోచన కాదన్నారు. పేద ప్రజలకు చెందవలసిన భూమిలో ఇండస్ట్రియల్ కంపెనీలు తీసుకురావడం సరైన పద్ధతి కాదని ఆలోచనను రెండు గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దీనిపై దృష్టి సారించి మల్లిసాల అడ్డుకొండ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కు అనే ఆలోచనను విరమించుకొని, పేద ప్రజలకు పంచి పెట్టాలని, లేనిపక్షంలో రెండు గ్రామాల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి కడితి సతీష్, మల్లిశాల గ్రామ నాయకులు బోడకుర్తి అబ్బులు, ఆగంట అప్పారావు, అన్నవరం, ముత్తా చంద్రావు, చింతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రేడు బీసీ కాలనీలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 19:** రూరల్ మండలంలోని తొర్రేడు గ్రామం బీసీ కాలనీలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాలు కలిసి ఝాన్సీ లక్ష్మీబాయి.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్య క్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ యనాపుఏసు మాట్లాడుతూ, ఝాన్సీ లక్ష్మీబాయి. దేశభక్తి, సాహసం, త్యాగం, పోరాట స్పూర్తి ప్రస్తావించారు. తిరుగుబాటులో ఆమె ప్రదర్శించిన అసమాన ధైర్యం ఈ తరం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. గ్రామంలోని చిన్నారులకు రాణి లక్ష్మీబాయి జీవిత గాథను పరిచయం చేస్తూ దేశభక్తి పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలలో స్వీయరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా చేపట్టారు. ఈ జయంతి సందర్భంగా గ్రామ ప్రజలు ఆమె చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తామని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్. ఒకటో మండలం అధ్యక్షులు నాగల శివకుమార్, ప్రధాన కార్యదర్శి కండెల్లి సురేష్, జిల్లా కార్యదర్శి స్వామి సూర్యకిరణ్, మండల ఉపాధ్యక్షురాలు ఆకుల నరసవేణి , మండల అధ్యక్షుడు రాయుడు సత్యనారాయణ మండల కార్యదర్శి లక్ష్మి గమ తోట సీనియర్ నాయకులు .బీవీ రామారావు గ్రామస్తులు పాల్గొన్నారు

# మద్యం సిండికేట్ వివాదంలో తెలుగుదేశం నాయకులకు అధిష్టానం చీవాట్లు

**సొంత షాపులు వదులుకోవాలి**

**లేదంటే బహిష్కరణ హెచ్చరిక**

**మద్యం సిండికేట్ లో నాయకులకు కోర్టు నోటీసులు**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 19**

ఇటీవల నగరంలో సంచలనం సృష్టించిన మద్యం సిండికేట్ వ్యవహారంలో తెలుగుదేశం నాయకుల పాత్ర , ముడుపుల చెల్లింపులకు జరిపిన వాయిస్ రికార్డులు బయటపడడంతో తెలుగుదేశం పార్టీ పరువు, ప్రతిష్టలు బజారున పడిన సంగతి విధితమే. ఈ వివాదాన్ని అడ్డం పెట్టుకొని స్తానిక వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకుల ధన దాహాన్ని ఎండకడుతూ మద్యం విధానం పై తెలుగుదేశం పార్టీ ద్వంద వైఖరిని ప్రజల్లో కి తీసుకు వెళ్తున్నారు. ఈ వివాదంలో ఆధ్యుడైన తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు నగరంలో మద్యం వ్యాపారం చేస్తున్న లైసెన్సు షాపుల యజమానులతో వ్యాపారంలో వస్తున్న నష్టాన్ని పూసుకోవడానికి సిండికేట్ గా మారాలని, ప్రతి షాప్ నుంచి స్థానిక ఎమ్మెల్యేకు, ఎక్సైజ్, పోలీస్ అధికారులకు కలిపి నెలకు రూ. 4.50 లక్షల రూపాయలు చొప్పున ముడుపులు ఇవ్వాలని మద్యం సిండికేట్ దారులతో మాట్లాడిన వాయిస్ రికార్డులు బయటపడ్డాయి. ఆ తర్వాత ఆ వాయిస్ రికార్డులు ఏ.ఐ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యర్థులు సృష్టించారని, ఆ వాయిస్ నాది కాదు ఫేక్ అని మజ్జి రాంబాబు తప్పించు కోవడం తెలిసిందే. అప్పటికే తెలుగుదేశం పార్టీ కి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. నష్ట నివారణ చర్యలు తీసుకుంటున్న తరుణంలో రెండోసారి మరో బాంబు పేలింది. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మద్యం వ్యాపారంలో భాగస్వామ్యులుగా ఉండి సిండికేట్ దారులతో సంబంధాలు ఉన్నాయనేందుకు నిదర్శనంగా మరో తెలుగుదేశం పార్టీ నాయకుడు స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు కు అత్యంత సన్నిహితుడు అయినా కిలపర్తి శ్రీనివాస్ కూడా మద్యం సిండికేట్ తో ఎమ్మెల్యేకు , ఎక్సైజ్, పోలీస్ అధికారులకు మీడియాకు నెలకు లక్ష 40 వేల చొప్పున చెల్లించాలని మద్యం సిండికేట్ తో జరిపిన వాయిస్ రికార్డులు తాజాగా బయటపడింది. ఈ రెండో వాయిస్ రికార్డు కూడా మద్యం సిండికేట్ తో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు ఉన్న సంబంధాలను బలపరుస్తుందని నగర ప్రజలు విశ్వసిస్తున్నారు. ఆ వాయిస్ తనది కాదని , ఫేక్ వాయిస్ అని కిలపర్తి కూడా ఖండించడం గమనార్హం. ఈ వ్యవహారాన్ని అదును గా తీసుకొని మాజీ ఎంపీ మార్గాని భరత్, మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ, ఇతర ప్రతిపక్ష వైసిపి నాయకులు, పార్టీ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల పైన, ఎమ్మెల్యే పాత్ర పైన తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల మద్యం కుంభకోణం దర్యాప్తు జరుగుతున్న తరుణంలో రాజమండ్రిలో మద్య వ్యాపారంలో తెలుగుదేశం నాయకుల పాత్ర బయట పడడంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇరకాటంలో పడింది. దాంతో స్థానిక తెలుగుదేశం నాయకులను అమరావతి పిలిపించుకొని మద్యం వ్యాపారంలో భాగస్వామ్యం వద్దని, ఇప్పటికే షాపులు ఏమైనా ఉంటే వెంటనే రద్దు చేసుకోవాలని, షాపుల లైసెన్స్ మార్చుకోవాలని, పార్టీకి చెడ్డ పేరు తీసుకురావద్దని అక్షింతలు వేశారని, లేదంటే పార్టీ నుంచి బహిష్కరణ వేటు తప్పదని హెచ్చరించినట్లు విశ్వాసనీ యంగా తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ నాయకుల పేర్ల మీద ఉన్న మద్యం షాపుల లైసెన్స్ మార్చేందుకు అదనంగా మరో రూ 25 లక్షల ఖర్చు అవుతుందని, దాంతో లైసెన్సులు మార్చడానికి వెనుకంజ వేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ మద్యం సిండికేట్ వ్యవహారంలో తెలుగుదేశం పార్టీకే చెందిన బర్ల బాబురావు అనే వ్యక్తి మద్యం సిండికేట్ లో వాయిస్ రికార్డుల్లో దొరికిపోయిన తెలుగుదేశం నాయకులు రాంబాబు, కిలపర్తి లతో పాటు మరో ముగ్గురికి కోర్టు నోటీసులు పంపించినట్లు తెలిసింది. రాజమండ్రి నగరంలో గత నాయకులకు అతీతంగా మద్యం వ్యాపారంలో తలదుర్చి తలబొప్పి కట్టించుకోవడమే కాకుండా , తెలుగుదేశం పార్టీని ప్రజల్లో అప్రతిష్టపాలు చేసిన స్థానిక పార్టీ నాయకులపై అధిష్టానం ఆగ్రహం గా ఉన్నట్లుగా తెలుస్తోంది. పార్టీకి నష్టం కలిగించే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్టానం స్పష్టమైన వైఖరితో ఉన్నట్లు తెలుస్తోంది.

